ప్రజాశక్తి
బుధవారం 8 మే 2024 1
అనంతపురం శ్రీ సత్యసాయి







హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశ వర్కర్‌ను పరామర్శిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ఎంఎల్‌హెచ్‌పి వేధింపులు..

ఆశావర్కర్ ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రి ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-గోరంట్ల టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఆశ వర్కర్‌గా పని చేస్తున్న శబరి ఎంఎల్‌హెచ్‌పి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు యత్నించింది. మంగళవారం ఉదయం ఆమె క్రిమిసంహారక మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి గౌతమి శబరిని అకారణంగా నిత్యం వేధిస్తుండంతో తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించిందన్నారు. ఆసుపత్రిలో మందులు, పరికరాలను శబరి ఎత్తుకెళ్లిందని అకారణంగా నిందలు మోపిందన్నారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శబరి ఇంట్లో క్రిమిసంహార మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు.

ఆసుపత్రి ఎదుట ఆందోళన

ఆశావర్కర్‌పై అకారణంగా నిందలు మోపి వేధింపులకు మిగతా 3లో

ఎంఎల్‌హెచ్‌పిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి : సిఐటియు 3లో.

మొదలైన ప్రలోభాలు

- ఓటుకు రెండు వేలు
- పంపిణీకి సిద్ధం ?
- ఓటు కొనుగోలుకు మొదలైన యత్నాలు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతుండటంతో అప్పుడే ఓటర్లకు గాలమేసే ప్రక్రియ ఉమ్మడి జిల్లాలో మొదలైంది. ఓటుకు రెండు వేల రూపాయల చొప్పున పంపిణీకి సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ వ్యవహారం రచ్చకెక్కిన విషయం తెలిసిందే. ఓట్లను కొనుగోలు చేసేందుకు అధికార పార్టీ నాయకుల ప్రయత్నించడంతో కళ్యాణదుర్గంలో వివాదం చోటు చేసుకుంది. అనంతపురంలోనూ కొంత మంది ఉద్యోగులు డబ్బులు తీసుకోకుండా తిరస్కరించారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నడుస్తూనే ఉంది. ఈ ఓట్లను కొనుగోలు చేసే ప్రయత్నాలు ఇప్పటికీ ఆగడం లేదు. ఇంతలోనే సాధారణ ఓటర్లకు డబ్బులు పంపిణీకి సమయత్తం అవుతున్నారు. అధికారపార్టీ ముఖ్య నేతల పర్యటన కూడా ఉండటంతో ఆ ప్రాంతాల్లో దీన్ని విజయవంతం చేసుకుని జనబలాన్ని నిరూపించుకునేందుకు డబ్బు పంపిణీని మొదలు పెట్టినట్టు ప్రచారం నడుస్తోంది. బూత్‌కు రూ.30 వేలు చొప్పున నేతలకు ఇస్తూ, ఓటర్లకు రెండు వేలు చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించి తెలుసోంది. ఇక మద్యం పంపిణీ గురించి వేరే చెప్పక్కర్లేదు. ప్రతి గ్రామం వారీగా నేతలకు మద్యం పంపిణీ బాధ్యతలను అప్పగించారు. జిల్లాలో ప్రధాన నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. డబ్బు పంపిణీ కోసం ప్రత్యేకంగా బయట నుంచి బృందాలు కూడా వచ్చినట్టు తెలుస్తోంది. వారి ద్వారా ఓటరుకు డబ్బును చేర్చే ప్రక్రియను మొదలు పెట్టారు. ప్రచారాలు ముగియడానికి సమయం ఆసన్నమవుతోంది. మరో మూడు రోజుల్లో ప్రచారాలు ముగియనున్నారు. ఆలోపే డబ్బు పంపిణీని పూర్తి చేసే ఆలోచన చేసే పనిలో నాయకులున్నారు. ఎందుకంటే చివరి నిమిషంలో చేర్చలేకపోతే ఫలితాలు తారుమారవుతాయన్న భయం నేతల్లో ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రచారాలు ముగిసేలోపు డబ్బులను ఓటర్లకు చేర్చే ఆలోచన చేస్తున్నారు. కొంత మంది నేతలు మాత్రం డబ్బులు పూర్తి స్థాయిలో అందక అవస్థలు పడుతున్న వారూ ఉన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్లి ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేసుకునే పనిలోనూ పడ్డారు. సర్దుబాటు కాకపోతే ముందే చేతులెత్తేసే పరిస్థితి వస్తుందన్న గుబులూ ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల్లోనూ ఉంది. ఈ రకంగా సార్వత్రిక ఎన్నికల డబ్బుల సంచులు చేరుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు స్థానాలున్నాయి. రెండింటి కలిపి ఆయా పార్టీల తరుపున పంపిణీకి డబ్బుల కట్టలు సిద్ధమవుతున్నాయి. ప్రధానంగా అధికార వైసిపి, టిడిపి నుంచే ఈ పంపిణీ ఎక్కువ భాగముంది. పోటాపోటీగా రెండు పార్టీలు పంపిణీకి సిద్ధమవుతున్నాయి. ఈ వారం రజుల్లో కోట్లాది రూపాయలు పంపిణీ జరగనుంది. ఈ రకంగా పంపిణీ కోసం తరలిస్తున్న డబ్బు అక్కడక్కడ మిగతా 3లో

ఎన్నికల విధుల్లో కలిసికట్టుగా పనిచేయాలి

- శాంతియుత పోలింగ్ నిర్వహణకు చర్యలు
- ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



సమావేశంలో మాట్లాడుతున్న అనంతపురం జిల్లా ఎన్నికల పరిశీలకులు రామమోహన్ మిశ్రా

సాధారణ ఎన్నికల్లో అధికారులు కలిసికట్టుగా పనిచేయడం ప్రత్యేక అవకాశంగా భావించి ఈ మేరకు విజయవంతం చేయాలని ఎన్నికల పరిశీలకులు రామ్‌మోహన్ మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం నాడు అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలు - 2024 సంసిద్ధతపై నోడల్ అధికారులు, ఇతర సిబ్బందితో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్‌ను శాంతియుతంగా నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు అన్ని రకాల జాగ్రత్తలు, పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. పోలింగ్ రోజు ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు అన్ని రకాల గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను సజావుగా జరిపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజక వర్గాలు, 20,20,366 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల కోసం 2,236 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ర్యాంపు, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, షేడ్, లైటింగ్ లాంటి అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించామన్నారు. 576 వీల్‌ఛైర్స్ సౌకర్యాన్ని కల్పించా మన్నారు. ఓటర్ గైడ్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పెండింగ్ వెంటనే పూర్తి చేస్తామన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద నిబంధనల ప్రకారం భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కోసం అన్ని భద్రత, బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు, అధికారులు పాల్గొన్నారు.

'అనంత'లో వర్షం

ఎండవేడిమికి కాస్త ఉపశమనం

ప్రజాశక్తి-అనంతపురం

చాలా రోజుల తర్వాత అనంతను వర్షం పలకరించింది. మంగళవారం సాయంత్రం అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు సమీప మండలాల్లో వర్షం కురిసింది. ఈదరుగాలుతో మొదలై రాత్రికి వర్షం పడింది. అనంతపురం బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్ ప్రాంతాల్లో దాదాపు అరగంట పాటు మోస్తారు వర్షం కురసింది. ఇన్ని రోజుల పాటు ఎండవేడిమితో సతమతం అయిన ప్రజలకు వర్షం కాస ఉపశమనాన్ని ఇచ్చింది. ఉరుములు, మెరుపులతో చినుకులు పడ్డాయి. కాగా ఈదురుగాలు మొదలవడంతో చాలా ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు కరెంట్‌ను తొలగించారు. దీంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు.

రాంపురంలో ఉద్రిక్తత

- పరిటాల సునీత ఎన్నికల ప్రచారంపై రాళ్లదాడి
- పోలీసుల రాకతో సద్దుమణిగిన వివాదం



రాళ్లదాడి చేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న యువకులను నిలువరిస్తున్న పోలీసులు

3లో..

జిల్లావ్యాప్తంగా పోలీసుల కవాతు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు కవాతులు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వెంకటశివారెడ్డి, ఇటుకలపల్లి ఎస్ఐ



పుట్లూరు మండలంలో ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం చియ్యేడు, పూలకుంట, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలో కవాతు, గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సంకల్పించామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు పోకూడదని సూచించారు.

పుట్లూరు : కేంద్ర బలగాలతో సమస్యాత్మక చింతకుంట, కందికాపుల గ్రామాల్లో మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి, పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని సమస్యాత్మక బండ్లపల్లి, బి.పప్పూరు, గుంజేపల్లి, సోదనపల్లి, గంగణపల్లి, గూగూడు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.



అనంతపురంరూరల్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన కాలనీల గుండా కవాతు సాగింది. తర్వాత నార్పల క్రాస్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు.

పెద్దపప్పూరు : తాడిపత్రి ఎస్‌డిపిఒ ఆదేశాల మేరకు యాడికి సర్కిల్ సిఐ రోషన్ పర్యవేక్షణలో మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కవాతుతోపాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.



టిడిపిలో చేరిన వారితో అమిలినేని సురేంద్రబాబు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : అమిలినేని

కళ్యాణదుర్గం : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజావేదిక వద్ద నియోజవర్గంలోని కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల పరిధిలోని సిబాయి, ఇట్లాంపల్లి, ఐదుకల్లు, భైరసముద్రం గ్రామానికి చెందిన సుమారు 50 వైసిపి కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వీరిని సురేంద్రబాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పార్టీని వీడి టిడిపిలో చేరడం శుభపరిణామన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. కనీసం ఇసుక దొరక్క కార్మికులు, సామాన్యులు అష్టకష్టాలు పడ్డారన్నారు. ఇలాంటి దౌర్భాగ్యపు పాలనలో కొనసాగడం ఇష్టం లేకనే చాలామంది టిడిపిలో చేరుతున్నారన్నారు. తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బిటిపి కాలువ పూర్తి చేయడంతోపాటు చెరువులకు నీరు నింపుతామన్నారు.

జోరుగా వైసిపి ఎన్నికల ప్రచారం

పామిడి : మండలంలోని పాల్యం తండాలో వైసిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి నాయకులు మంజునాథ్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

పారిశుధ్య కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మండే ఎండల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నెలరోజుల పాటు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు రవికాంత్ రమణ ముందుకు వచ్చారు. ఈమేరకు సిఐటియు నాయకత్వంలో మంగళవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి కమిషనర్ మూఘస్వరూప్‌తో కలిసి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 47 డిగ్రీల ఎండ సైతం లెక్కజేయకుండా మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారికోసం మంచి నీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇప్పటికే పంపిణీ చేస్తున్నామన్నారు. ఇలాంటి సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నెల రోజుల పాటు రోజూ దాదాపు 600 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు రవికాంత్ రమణ ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హరిబాబు, సెక్రటరీ సంఘం శ్రీనివాసులు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, సెక్షన్ సూపరింటెండెంట్ దేవ శంకర్, మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏటీఎం నాగరాజు, కె.నాగభూషణం, రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం కార్యదర్శి నల్లప్ప, నగర అధ్యక్ష కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, ఇంజనీరింగ్ సెక్షన్ జిల్లా కార్యదర్శి రాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబుళపతి, మురళి, ఉపాధ్యక్షులు శశింద్ర కుమార్,కమిటీ సభ్యులు శ్రీనివాస్ మూర్తి, ప్రభాకర్, అక్కులప్ప, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కమిషనర్ మేఘస్వరూప్

టిడిపి ఎన్నికల ప్రచారం

నార్పల : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణకు మద్దతుగా టిడిపి నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆకుల బాబు (విజయకుమార్) ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. భవిష్యత్తు తరాల భవిష్యత్తు బాగుండాలన్నా.. అనుభవశాలి, రాష్ట్రాన్ని సుదీర్ఘంగా పాలించిన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచి కుళ్లాయప్ప, నాయకులు ఆకుల అనిల్, ఆకుల కిషోర్, వార్డు సభ్యులు నాగభూషణం, గాండ్ల దాసు, పరంధామ, రాధాకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

అల్లూరి సీతారామరాజుకు నివాళి

అనంతపురం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ఎస్-ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఇందులో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసి అంజళి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రభాకర్‌రాజు, సెక్రటరీ కె.నిర్మలమ్మ, గవర్నింగ్ సభ్యులు ఎం.రవీంద్ర, ఎ.ఎర్రిస్వామి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చిన్నవయస్సుల్లోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు అని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఎన్.ఓబిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



అల్లూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

దేశంతో పాటు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వజ్రకరూరు మండల పరిధిలోని కమలపాడు, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అమలు చేయనున్న పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. కేవలం బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ మణిపూర్ లాంటి రాష్ట్రాల్లో మారణహోమం సృష్టించిందని ఆరోపించారు. ఈ ఘటనపై రాష్ట్రంలో వైసిపి, టిడిపి నాయకులు నోరు మెదపకోవడం బాధాకరమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అధినేతలు బిజెపి వ్యవహరిస్తున్న తీరుపై మాట్లాడడం లేదంటే ఆ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నది నగ్నసత్యం అన్నారు. మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ అధిష్టానం మొదలుకుని పిసిసి అధ్యక్షురాలు షర్మిల ముక్తకంఠంతో ఖండించారని గుర్తు చేశారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడాలన్నా, ప్రజాస్వామ్యంతోపాటు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయకుండా చూడాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



వృద్ధుడికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ట్యాంకర్లతో నీరు సరఫరా

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో నగరంలోని నవయుగ కాలనీకి ఉచితంగా నీరు సరఫరా చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి ఎజిఎం హుబ్లీ ఎయిర్ పోర్టు ఆర్.శ్రీనివాస్ సహకారంతో నాలుగు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కవిన్ ఆదిత్య, పెద్దమ్మ గుడి అర్చకులు రాజు, నాగమణమ్మ, లక్ష్మి, రజియాబాను, ముంతాజ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



తాగునీరు సరఫరా చేస్తున్న నిర్మలమురళి

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం : నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే సోలార్, విద్యుత్ పార్కులు మంజూరు చేయించామన్నారు. రామగిరి, కొత్తపల్లి, ముత్తవకుంట్ల, తల్లిమడుగుల ప్రాంతాల్లో 300 మెగావాట్ల పార్కు నిర్మాణం కానున్నట్లు తెలిపారు. 18 నెలల్లో నిర్మాణం పూర్తి కానుందన్నారు. తద్వారా 600 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. అలాగే కనగానపల్లి మండలం కే ఎన్ పాల్యం, మద్దెల చెరువు, భానుకోట వరకూ 1050 మెగావాట్ల సోలార్ పార్క్ ఏర్పాటు కానుందన్నారు. దీని నిర్మాణ బాధ్యలను జిందాల్ కంపెనీకి అప్పగించినట్లు తెలిపారు. దీనిద్వారా 2 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. పరిటాల రవీంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మూసేయించిన రామగిరి బంగారు గనులను కూడా తెరిపిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సర్వే కూడా పూర్తయిందన్నారు. త్వరలోనే బంగారు నిక్షేపాలు వెలికి తీసే పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఇక్కడ కూడా దాదాపు 3,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనునున్నట్లు తెలిపారు. రాప్తాడు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అయితే నన్ను గెలిపించడానికి మీరు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

నెలగొండ అతిసార బాధితులకు వైద్య చికిత్సలు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు మండల పరిధిలోని నెలగొండ గ్రామంలో విజృంభించిన అతిసారపై వైద్యాధికారులు స్పందించారు. గ్రామానికి చెందిన 22 మంది రెండు రోజుల కిందట అతిసారా లక్షణాలైన వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారులు దీనిపై స్పందించారు. చికిత్సల నిమిత్తం వచ్చిన వారికి గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. గ్రామంలో ఎలాంటి అనారోగ్య సమస్యలున్నా వెంటనే ఆసుపత్రికి రావాలని వైద్యులు గ్రామస్తులకు సూచించారు. నాగసముద్రం పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరామర్శించిన వారిలో సర్పంచి పాటిల్ భాగ్యమ్మ, ఎంపిడివో శ్రీకాంత్ చౌదరి, ఈవోఆర్డీ శివాజీ రెడ్డిలు ఉన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

బాధితులకు సిపిఎం పరామర్శ

మండల పరిధిలోని నెలగొండ గ్రామంలో వైద్య అధికారులు తక్షణమే పర్యటించి యుద్ధ ప్రాతిపదికన వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కలుషిత నీరుతాగి అస్వస్థతకు గురై గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సల పొందుతున్న నెలగొండ గ్రామస్తులను సిపిఎం బందం మంగళవారం పరామర్శించింది. అస్వస్థతకు గల కారణాలను బాధితులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నీటి పైపులైన్ డ్రైయినేజీ మీదుగా ఉండటం వల్ల కొన్నిచోట్ల లీకై కలుషిత నీరు సరఫరా అయ్యిందన్నారు. గ్రామంలో నీటి ట్యాంక్ సరిగా శుభ్రం చేయడం లేదన్నారు. ఈ కారణాలతోనే 28 మంది అస్వస్థతకు గురయ్యారన్నారు. ఆసుపత్రిలో చేరిన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. నెలగొండ గ్రామానికి వెళ్లి అస్వస్థతకు గల కారణాలను పరిశీలించి నివారణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. మూడు రోజుల పాటు గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన రెడ్డిని కోరారు.

రాంపురంలో ఉద్రిక్తత

పరిటాల సునీత ఎన్నికల ప్రచారంపై రాళ్లదాడి

ప్రజాశక్తి-అనంతపురం

రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికలు రణరంగాన్ని తలపిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య ఘర్షణ జరుగుతోంది. తాజాగా మంగళవారం నాడు కనగానపల్లి మండలం రాంపురం గ్రామంలో టిడిపి అభ్యర్థి పరిటాల సునీత ఎన్నికల ప్రచార వాహనాలపై కొందరు వైసిపి మద్దతుదారులు రాళ్ల దాడి చేశారు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి పరిటాల సునీత రాంపురం గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో కాన్వాయ్‌పై నుంచి పరిటాల సునీత ప్రసంగిస్తున్న తరుణంలో వైసిపి మద్దతుదారులు కవ్వింపు చర్యలకు దిగారు. కొందరు యువకులు చొక్కాలు విప్పి.. మిద్దెలపై నుంచి రాళ్లు రువ్వారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. అక్కడున్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు ముగ్గురు కానిస్టేబుళ్లు ఎంత ప్రయత్నించినా వినకపోవడంతో వారు ఎస్ఐకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ప్రత్యేక పోలీసు బలగాలతో అక్కడికి చేరుకుని రాళ్లు రువ్వుతున్న వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. చాలా సేపు తర్వాత వారిని పోలీసులు నిలువరించారు. ఈ సమయంలో పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో టిడిపికి వస్తున్న మద్దతును చూసి ఓర్వలేక వైసిపి వాళ్లు ఇలా దాడులు చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వాటికి బెదిరేది లేదని ఇంతకు ఇంత ధీటుగా సమాధానం ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు, రాష్ట్రంలో టిడిపి విజయం సాధిస్తుందన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టంతో నష్టం

టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు జి.వెంకటశివుడు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం తీవ్ర నష్టదాయకం అని, తక్షణం దీనిని రద్దు చేయాలని అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ భారతికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టంతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందన్నారు. ఆ చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులను అన్యాక్రాంతం చేసేలా ఉన్నాయన్నారు. ప్రజల ఆస్తులను వైసీపీ నేతల పరం చేసేందుకే జగన్ కుట్రపన్నారని ఆరోపించారు. రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకులు నంద్యాల రంగారెడ్డి, గోవర్ధన్ గౌడ్, ఎల్లప్ప గౌడ్, సుధీర్ గౌడ్, సుధాకర్ యాదవ్, మాజీ ఎంపిటీసీ కుమార్, మాజీ సర్పంచులు ఎ.నరసింహులు, వైకుంఠ పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో విఆర్‌కు ఇద్దరు కానిస్టేబుళ్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎన్నికల విధుల సమయంలో వాదులాడుకున్న ఇద్దరు కానిస్టేబుళ్లపై శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి చర్యలు తీసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రొళ్ల మండల పిల్లిగుండ్ల చెక్‌పోస్టు వద్ద విధుల విషయంలో కానిస్టేబుళ్లు శివ, నారాయణ స్వామిలు సోమవారం ఉదయం తీవ్ర స్థాయిలో వాదులాడుకున్నారు. వీరు వాదులాడుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అయ్యింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎస్పీ మాధవరెడ్డి ఇద్దరు కానిస్టేబుళ్లను విఆర్‌కు పంపుతూ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. సంఘటనపై విచారణ అనంతరం పోలీస్ శాఖ పరంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

ఆశావర్కర్ ఆత్మహత్యాయత్నం

గురి చేసిన ఎంఎల్‌హెచ్‌పిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబ మాట్లాడుతూ ఆశ వర్కర్ శబరిని వేధించిన గౌతమిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు గంట పాటు ఆందోళన కొనసాగింది. ఈ విషయం తెలుసుకున్న సిఐ సుబ్బరాయుడు అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి న్యాయం చేస్తామని చెప్పారు. దీంతో ఆశావర్కర్లు ఆందోళన విరమించారు.

మొదలైన ప్రలోభాలు

పోలీసులకు పట్టుబడుతున్న విషయం కూడా తెలిసింది. ఇటీవల అనంతపురం నగరంలో పట్టుబడిన రెండు కోట్ల రూపాయలు కూడా ఎన్నికల్లో పంపిణీ కోసం తరలిస్తున్నదేనన్న ఆరోపణలున్నాయి. పట్టుబడకుండా ఇతర ప్రాంతాలకు పెద్దమొత్తంలోనే చేరిందన్న ఆరోపణలున్నాయి. ప్రతి నియోజకవర్గంలో సగటున రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు పంపిణీ జరిగే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు సైతం అంచనా వేస్తున్నారు.

పరిపూర్ణానంద స్వామి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న పరిపూర్ణానంద స్వామి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి, విజయనగర్ వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదే విధంగా రోడ్ షో, ఇంటింట ప్రచారం నిర్వహించి తన అగ్గి పెట్టె గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే హిందూపురాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటువేసి తనకు మద్దతు ఇవ్వాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-గుత్తి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆర్డీటీ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం ఎన్నికల నోడల్ అధికారి జీవి.రాజ్ కుమార్, ఎంపిడివో శ్రీనివాసులు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ఏటిఎల్ నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జేటీవో మనోహర్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

గోరంట్ల సబ్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ శబరి ఆత్మహత్యకు కారణమైన ఎంఎల్‌హెచ్‌పి గౌతమిని విధుల నుంచి సస్పెండ్ చేసి, ఆమెపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు యత్నించి హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శబరిని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెడ్‌పి శ్రీనివాసులుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యకు పాల్పడిన శబరి మాట్లాడుతు సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి గౌతమి తనను కావాలనే వేధింపులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఫర్లు చేసే పనులను సైతం తనతోనే చేయిస్తూ చిత్రహింసలకు గురి చేస్తోందన్నారు. ఈ హింసలను భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డానని తెలియజేసింది. అనంతరం ఈఎస్.వెంకటేష్ మాట్లాడుతు గోరంట్ల సబ్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి గౌతమి ఆశా వర్కర్లను విధుల పేరుతో వేధింపులకు పాల్పడుతోందన్నారు. ఉన్నతాధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆశా వర్కర్లకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి

ఆలం వెంకట నరసానాయుడు

ప్రజాశక్తి-నార్పల

తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్ని గ్రామాలూ అభివృద్ధి చెందాయని టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు తెలియజేశారు. మండల కేంద్రంలోని సిపిఎం కాలనీలో మంగళవారం నాడు శింగనమల కూటమి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. సూపర్ సిక్స్ ద్వారా అందరికీ లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. సైకో జగన్‌ను ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిఎల్.లక్ష్మీనారాయణ, ప్రతాప్ చౌదరి, ఉషోదయ సుధాకర్, తెలుగు యువత చంద్రబాబు, బాలనాగి నరేష్, టీవీల రామానాయుడు, తలారి ప్రతాప్, వల్లం అనిల్, నడిమింటి రాము, వడ్డే మహేష్, తలారి హరీష్, మహేష్, కార్తీక్, మురళి, కడపల చిన్న కాటమయ్య పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు జగనన్న అండ

ప్రజాశక్తి-గుత్తి

బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నారని డోన్ ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మంగళవారం నాడు కౌన్సిలర్ కె.సుచరిత రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటమి తప్పదన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా ఎ.శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డి.భాస్కర్ రెడ్డి, డిష్ అన్వర్, వై.రంగ ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, సి.రాము, రహంతుల్లా, పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో గందరగోళం

♦గంటల తరబడి క్యూలైన్లో నిరీక్షణ ♦బయటి జిల్లాల ఓటర్లకు తప్పని తిప్పలు


కదిరిలో బారులు తీరిన ఓటర్లు


పుట్టపర్తిలో ఎండలో నిల్చొన్న ఓటర్లు

ప్రజాశక్తి - కదిరి అర్బన్

మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరవుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కదిరి నియోజకవర్గంలో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు కొంతవరకు ఇబ్బందులు పడ్డారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన ఎండ, వేడి ఉండడంతో కొంతమంది క్యూ లైన్ లో నిలబడలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనీసం నీడ కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి ఇన్ని ఇబ్బందులు ఎప్పుడూ పడలేదని మరి కొంతమంది ఉద్యోగులు వాపోయారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి ఎక్కువమంది మహిళలు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులు ఓటును వినియోగించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాజకీయ నాయకులు మాత్రం వారి స్వార్థం కోసం తహతహలాడుతూ కన్పించారు. అధికార పార్టీ నాయకులు చీటీలు తీసుకొని వైసీపీ అభ్యర్థి ప్రధాన అనుచరుడు వద్ద నుండి ఫోన్ పే వేయించడం విమర్శలకు తావిచ్చింది. పోలింగ్ కేంద్రాల లోకి వెళ్లి మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి పనులు వారు చూసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా వైసీపీ నాయకులు, టిడిపి కార్యకర్తల మధ్య చిన్న వాగ్వావాదం చోటుచేసుకుంది. డిఎస్‌పి శ్రీలత, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య వారికి సర్ది చెప్పి పంపించేశారు. బుధవారం 8వ తేదీ 9 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు ఎన్నికల విధులకు హాజరవుతున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి వంశీకృష్ణ తెలిపారు.

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి లోని చిన్న పల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో అధికారులు సరైన సదుపాయాల కల్పించకపోవడంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని అధికారులు పేర్కొనడంతో పలు ప్రాంతాల నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పాఠశాల ఆవరణంలో ఒక గదిలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో ఎండ వేడిమికి తాళలేక మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటలపాటు నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నెలకొంటున్న సమయంలో తగిన ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు, తూతూ మంత్రంగా షామియనాలు వేసి వదిలివేయడంతో ఎండకు తాళలేక మహిళ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని ఉద్యోగులు, స్థానిక పాత్రికేయులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియక ఆందోళనకు గురికాగా, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఉద్యోగులు పలుమార్లు అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని పక్క నియోజకవర్గాలతో పాటు, సత్య సాయి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పక్క జిల్లాకు చెందినవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి రాగా వారికి సరైన సమాచారం అందకపోవడంతో ఫెసిలిటేషన్ సెంటర్ లో తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఓటు హక్కు విషయంలో సందేహాలను నివృత్తి చేసి వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉద్యోగులు అధికారులపై ఆందోళన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఓటు వేయడానికి వస్తే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వకపోగా, సమాధానాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, తిరిగి రేపు రండి అంటున్నారని వాపోయారు.

హిందూపురం : హిందూపురం నియోజక వర్గంలో మూడో రోజు మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. పట్టణ పరిధిలోనికొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు సంబంధించి మొత్తం 1986 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మొదటి రోజు శనివారం 273, రెండో రోజు సోమవారం 332, మంగళవారం 799 ఓట్లు పోలింగ్ అయినట్లు ఆర్ఒ అభిషేక్ కుమార్ తెలిపారు. ఓట్లు వినియోగించుకునే ఉద్యోగులందరికి తగిన సౌకర్యాలను కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


ధర్మవరంలో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్, వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

కాంగ్రెస్ గెలుపుతోనే శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆపార్టీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని జామియా మసీదు రోడ్డు, దర్గా వీధి, మార్కెట్ వీధి, లోని కోట, గొల్ల వీధి, బ్రాహ్మణ వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావడంతో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, జేవి రమణ, వెంకటస్వామి, రవికుమార్ వెంకటనారాయణ, శ్రీనివాసులు, పోలా లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకులు ఎస్.హెచ్. బాషా, జంగాలపల్లి పెద్దన్న, మారుతి, నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, నారాయణస్వామి, మునఫ్, జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మన్సూర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తచెరువు : కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని మండల కన్వీనర్ బెల్లం నజీర్‌బాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ తెలిపారు. కొత్త చెరువులోని బుక్కపట్నం రోడ్డు బస్టాండ్ కూడలి ధర్మవరం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థికి సాహింకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు శామీర్ భాయ్, కాంగ్రెస్ నాయకులు సనావుల్లా, శివ బాయ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పట్టణంలోని చిన్న పల్లి ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పరిశీలించారు. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో కొందరు వైసీపీ మద్దతుదారులు కేంద్రంలోకి వెళ్లినప్పుడు టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య కొంతసేపు వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. అయితే పోలీసులు జోక్యం చేసుకొని వారిని అక్కడ నుంచి పంపించేశారు. విషయం తెలుసుకున్న డిఎస్పి వాసుదేవన్ అక్కడికి చేరుకోగా పరిస్థితి చక్కబడింది. అనంతరం కలెక్టర్ అక్కడికి చేరుకొని ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులను నిర్వర్తించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : జిల్లాలో అత్యవసర సేవలకు సంబంధించి పోలీసు వారి కోసం 1211 పోలీసు సిబ్బంది కోసం ఈ నెల 7,8 9 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని పోస్టల్ నోడల్ అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పోలీస్, హోమ్ గార్డ్ ఉద్యోగులకు


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్

పుట్టపర్తిలో గల సూపరింటెండెంట్ పోలీసు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును సద్వినియోగంచేసుకుంటున్నారు. ఈ తరుణంలో శ్రీ సత్య సాయి జిల్లా అడిషనల్ ఎస్పీ విష్ణు ఫెసిలిటేషన్ సెంటర్లలో హెల్ప్ డెస్క్‌ను ప్రక్రియను పరిశీలించారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

నందమూరి రామక్రిష్ణ


నందమూరి రామక్రిష్ణకు స్వాగతం పలుకుతున్న స్థానిక నాయకులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

నియోజకవర్గం అభివృద్ధి కోసం హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని బాలక్రిష్ణ సోదరుడు నందమూరి రామక్రిష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారానికి హిందూపురం విచ్చేసిన సందర్భంగా రామకృష్ణకు కొడికొండ చెక్‌పోస్టు వద్ద టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పెనుకొండలోని కియా ఫ్యాక్టరీ టిడిపి ప్రభుత్వ హయాంలోనే వచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారం పెట్టిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగారెడ్డి, రామప్ప, నాగరాజు యాదవ్, ముద్దన్న, నారాయణస్వామి, లక్ష్మి నారాయణ యాదవ్, ఆదినారాయణ, నాగరాజు స్వామి, చౌడప్ప, గంగధరప్ప, నారాయణస్వామి, జనసేన మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి, తొత్తులను చిత్తుగా ఓడించండి

ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ జాఫర్ వలి

ప్రజాశక్తి-హిందూపురం

బిజెపిని, దాంతో అంటకాగిన టిడిపి, జనసేన, వైసిపిలను చిత్తుగా ఓడించాలని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ జాఫర్ వలి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి, లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి దివాలా తీసేలా అవినీతి, అక్రమాలు, అరాచకాలతో పాలన సాగించిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఏ రకమైన ఎజెండా లేకుండా, తెలుగుదేశం పల్లకి మోయడానికి ఆవిర్భవించిన జనసేనకు బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి, టిడిపి కూటమిల్లో ఎవరికి ఓటేసినా అది బిజెపికి చేరుతుందని, కేసుల భయంతో రెండు పార్టీలు కమలం పార్టీకి ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే బిజెపి నేతలు నాడు కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజ అభివృద్ధికోసం ఇచ్చిన రిజర్వేషన్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తి వేస్తామని బహిరంగంగ ప్రకటిస్తున్నారన్నారు. దీనికి టిడిపి, జనసేన మద్దతు పలుకుతున్నాయని ఆరోపించారు. ఇక వైసిపి సైతం ఇదే



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దారిలో ఉందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం, ఇతర ఇండియా బ్లాక్ పార్టీలు బలపర్చిన ఇనాయతుల్లా, సమద్ షాహీన్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖలీల్, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. గెలుపే ధ్యేయంగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారాలు చేస్తున్నారు. పోటీ నువ్వా.. నేనా.. అన్నట్లు ఉండడంతో గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. అభ్యర్థి ఒక్కరే తిరిగితే ఓటర్లందరినీ కలుసుకోలేమన్న ఉద్దేశంతో కుటుంబ సభ్యులు మొత్తం ప్రచారం రంగంలోకి దూకేశారు. ఏ ఒక్క ఓటరునూ వదలకూడదన్న ఉద్దేశంతో అందరూ ప్రచారాన్ని గట్టిగా నిర్వహిస్తున్నారు. అభ్యర్థి భార్య, కుమారుడు, కుమార్తె, తండ్రి, అన్నలు, చెల్లెళ్లు ఇలా ఒక్కరేమిటి వారి రక్తసంబంధీకులందరూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. తమ కుటుంబ సభ్యుడి గెలుపుకోసం సకుటుంబ సపరివార సమేతంగా వారి బంధువులు ప్రచారం చేస్తున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



ప్రచారాల్లో అభ్యర్థుల కుటుంబ సభ్యులు

గెలుపుకోసం విశ్వప్రయత్నాలు

ఏ ఒక్క అవకాశాన్నీ వదలని అభ్యర్థులు


రోడ్‌షోలో నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర


ప్రచారంలో కందికుంట సతీమణి, తదితరులు


ఓటు అభ్యర్థిస్తున్న టిటిపి అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి, తదితరులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. పోలింగ్‌కు మరో ఆరురోజులే మిగిలిఉన్నాయి. దీంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అందులో భాగంగా పోటీ చేస్తున్న వ్యక్తితో పాటు కుటుంబ సభ్యులు ప్రణాళిక వేసుకుని ముందుకు సాగుతున్నారు. ఉదయం లేవగానే కార్యకర్తలతో కలిసి గ్రామంలోకి వెళ్తున్నారు. ఓటర్లను స్వయంగా కలిసి తమ అభ్యర్థిని గెలిపించాలని వేడుకుంటున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వ్యక్తి భార్య, కుమారుడు లాంటి వారు వచ్చి ఓట్లు అడుగుతుంటే ప్రజలు కూడా ఒకింత సంతోషపడుతున్నారు. ఎప్పుడూ తమ గ్రామానికి రానివారు వస్తున్నారన్న ఉద్దేశంతో ఆయా పార్టీల మద్దతుదారులు పెద్ద ఎత్తునే వారికి స్వాగత కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.


అన్ని నియోజకవర్గాల్లో అందరూ..

ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థుల కుటుంబ సభ్యులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. హిందూపురంలో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పోటీ చేస్తున్నారు. ఈయనకు మద్దతుగా ఆయన భార్య వసుంధర ప్రచారం చేస్తున్నారు. పది రోజుల క్రితమే ఆమె హిందూపురానికి వచ్చారు. ప్రతి రోజు ఆమె ఓటర్లను కలిసి తన భర్తను గెలిపించాలని కోరుతున్నారు. ఆమెతో పాటు కుమార్తెలు ప్రచారం నిర్వహించారు. తాజాగా బాలక్రిష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ కూడా రంగప్రవేశం చేశారు. వైసిపి అభ్యర్థి దీపిక తరపున ఆమె భర్త, పార్టీ ముఖ్యనాయకులు ప్రచారం చేస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పల్లె సింధూరకు మద్దతుగా ఆమె మామ పల్లె రఘునాథరెడ్డి, భర్త పల్లె క్రిష్ణకిషోర్ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కుటుంబసభ్యులంతా ప్రచారంలో పాల్గొంటుండటం నియోజకవర్గంలోని ఆపార్టీశ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇదే నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా ఆయన భార్య దుద్దుకుంట అపర్ణ ప్రచారం చేస్తున్నారు.కదిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తరపున ఆయన భార్య కందికుంట యశోదమ్మ ప్రచారం చేస్తున్నారు. ఉరవకొండలో పయ్యావుల కేశవ్‌కు మద్దతుగా ఆయన కుమారుడు ప్రచారం చేస్తున్నారు. విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా ఆయన కుమారుడు ప్రచారం చేస్తున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ప్రసాద్‌కు మద్దతుగా ఆయన సతీమణి పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గుంతకల్లులో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా ఆయన సోదరులు, కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇండియా వేదిక అభ్యర్థులు కూడా ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టిపోటీ ఇస్తున్నారు. శింగనమలలో సాకే శైలజనాథ్, రాప్తాడు శంకర్, ఉరవకొండ మధుసూదన్‌రెడ్డి, హిందూపురం ఇనాయతుల్లా, పుట్టపర్తి దాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ధర్మవరం రంగన అశ్వర్థనారాయణ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ అభ్యర్థుల కుటుంబ సభ్యులు కలియదిరుగుతున్నారు.

ఉదయాన్నే ప్రచారంలోకి

అభ్యర్థుల తరపున కుటుంబ సభ్యుల ప్రచారాలు ఉదయాన్నే ప్రారంభిచేస్తున్నారు. ఇంట్లో టిఫిన్ చేసుకుని వెంటనే ప్రచారం మొదలు పెడుతున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లోకి వెళ్తున్నారు. ఓ వైపు ఎండలు మండుతున్నా లెక్క చేయకుండా ప్రచారాన్ని చేస్తున్నారు. వీళ్ల చేస్తున్న ప్రచారాలు గెలుపుపై ఎంత మేర ప్రభావం చూపుతాయన్నది ఇప్పుడు అందరి మదిలోనూ మెదులుతున్న ప్రశ్న. కొందరికి ప్రచారం చేస్తుండడం కొత్త కావడంతో కొన్ని ఇబ్బందులూ తలెత్తుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తే సమాధానం ఇవ్వలేకపోతున్నారు. మమ్మల్ని గెలిపిస్తే ఈ సారి సమస్యలన్నింటినీ పరిష్కరించేస్తాం అని చెప్పి అక్కడి నుంచి వెళ్తున్నారు. మొత్తం మీద అభ్యర్థుల కుటుంబ సభ్యులు చేస్తున్న ప్రచారాలు ఎవరిని గెలుపు వాకిట నిలబడతాయో వేచి చూడాలి మరి.


కోడలకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి


ఎన్నికల ప్రచారంలో విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి


ఓటు అభ్యర్థిస్తున్న దుద్దుకుంట సతీమణి అపర్ణరెడ్డి

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్య

ప్రజాశక్తి - లేపాక్షి

మండలం పరిధిలోని పి . సడ్లపల్లికి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ (37)కు పెళ్లి సంబంధాలు ఎక్కడ చూసిన కుదరడం లేదని మనస్తాపం చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామానికి చెందిన ఆదినారాయణమ్మ (42)కు భర్త నరసింహప్ప, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈమె మృతికి కారణాలు తెలియరాలేదు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రోబ్ అంతర్జాతీయ యంత్ర పరిశ్రమ ప్రారంభం

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల పరిధిలోని గుడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో అంతర్జాతీయ యంత్ర పరిశ్రమ గ్రోబ్ ఆరవ ఉత్పత్తి సంస్థను సంస్థ యజమానులు క్రిస్టియన్ గ్రోబ్, జర్మన్ వాక్ మిల్లర్, ఉల్ ఫార్మ్ వెబర్, క్రిస్టియన్ మిల్లర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రోబ్ గ్రూప్ మొదటి సంస్థ 1968లో జర్మనీలో ప్రారంభించామన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరు ఉత్పత్తి విభాగ సంస్థలు ఉన్నాయని పదిహేను సేల్స్ అండ్ సర్వీసెస్ విభాగ సంస్థలు ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రారంభించిన ఆరవ ఉత్పత్తి విభాగ సంస్థ మొదటి విడత ప్రారంభ పెట్టుబడి 135 కోట్ల రూపాయలని దీనిని 400 కోట్ల వరకు పెంచుతామని వివరించారు. తమ సంస్థ సుమారు 8400 మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన ఆరవ గ్రోబ్ ఉత్పత్తి విభాగ సంస్థలో అత్యధిక సాంకేతిక ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు.

443 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పోస్టల్ బ్యాలెట్ ద్వారా పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 443 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇతర జిల్లాలో విధులకు వెళ్లినవారు 163 మంది ఓటు వేయగా, జిల్లాలో పుట్టపర్తి ఫెసిలిటేషన్ కేంద్రంలో 56 మంది, ధర్మవరం 63 మంది, పెనుకొండ 48 మంది, మడకశిర 26 మంది, హిందూపురం 33 మంది, కదిరి కేంద్రంలో 54 మంది తమ ఓటును వినియోగించుకున్నట్లు నోడల్ అధికారి శివరంగప్రసాద్ తెలిపారు. 8,9 తేదీలలో కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించింది.

విశ్వబ్రాహ్మణులు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు తనకు అండగా ఉండటం హర్షనీయమన్నారు. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్ రాజశేఖర్ బాబు తిరిగి సొంత గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పివి.పవన్ కుమార్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్, కదిరి జనసేన ఇన్‌ఛార్జి భైరప్రసాద్, కదిరి పట్టణ టిడిపి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పట్టం కట్టండి

ప్రజాశక్తి-హిందూపురం

గత ఐదేళ్లల్లో సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే కాకుండా అభివృద్ధి చేశామని, వాటిని చూసి వైసిపిని గెలిపించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ అన్నారు. మంగళవారం పట్టణంలో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపికలతో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ రోడ్ షో, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మెన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేతిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్



ఎన్నికల ప్రచారంలో కేతిరెడ్డి

పట్టణంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం కొనసాగించారు. పట్టణంలోని 9,10,11,14వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రెండు పర్యాయాల్లో ధర్మవరం పట్టణంలో 25వేల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామన్నారు. ఈ ఎన్నికల్లో పొరపాటున చంద్రబాబుకు అవకాశమిచ్చారంటే పేద వారు మరింత పేదవారవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాకులు మాసపల్లి సాయికుమార్, పెబుజూరు నాగరాజు, కష్టాపురం జమీర్ అహ్మద్, అత్తార్ జిలాన్‌బాషా, తొండమాల రవి, తొండమాల ఉమాదేవి, గజ్జల శివ, చాంద్‌బాషా, గడ్డం కుళ్లాయప్ప, గడ్డం కుమార్, ముస్తాక్‌అహ్మద్, పాలసూరి, అరిగెల రమేష్‌బాబు, తీర్ధాల వెంకటరమణ, సుభాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని కళాశాలపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు లేకుండా ప్రచారాలు నిర్వహించడమే కాకుండా అడ్మిషన్లు చేపడుతున్న ఐకాన్ జూనియర్ కళాశాలపై ఇంటర్మీడియట్ అధికారులు వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. పట్టణంలోని బీసీ కళాశాల వసతిగృహంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు పట్టణ సమీపంలోని సేవా మందిర్ వద్ద ప్రభుత్వ అనుమతులు పొందకుండానే ఐకాన్ జూనియర్ కళాశాలను నిర్వాహకులు ప్రారంభించారన్నారు. ఎటువంటి ముందస్తు ప్రచారాలు నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పట్టణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రచారాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ కళాశాల నిర్వహణ కోసం భవనాలు లేవని, డిగ్రీ కళాశాలలోనే నిర్వహిస్తున్నారని అన్నారు. ఇది తెలిసినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కళాశాల నిర్వాహకులకు అడిగితే తమకు అనుమతులు ఉన్నాయని అంటున్నారని అన్నారు. భవనాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వం అనుమతులు ఎలా మంజూరు చేసిందని ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి నిబంధనలు పాటించని ఐకాన్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, తరుణ్, పవన్, మహేష్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో ఉద్రిక్తత

టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య తోపులాట
ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు



ఇరువర్గాలకు చెదరగొడుతున్న పోలీసులు

ప్రజాశక్తి -పెనుకొండ

పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతోంది.ఉదయం నుండి టీడీపీ, వైసిపీ శ్రేణులు తమ పార్టీ కి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ జూనియర్ కళాశాల గేటు వద్ద వున్నారు.ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పోలింగ్ కేంద్రం కు వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడి నుండి వెళ్లిపోయారు.అనంతరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ రెడ్డి పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లేందుకు కారులో వస్తుండగా పోలీసులు కారు ఆపి ఒక్కరే వెళ్లాలని చెప్పడంతో కారు దిగి పోలింగ్ వద్దకు బయలుదేరాడు. ఈ సమయంలో కారులో వైసీపీ నాయకులు జయశంకర్ రెడ్డి ని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లకూడదని అడ్డుచెప్పారు. ఈ సమయంలో టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య పరస్పరం మాటల యుద్ధం, తోపులాట చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద వున్న సిఐ యుగంధర్‌ంటనే అక్కడికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి నుండి పంపించేశారు.ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత పరిస్థితి నెలకొండంతో పోలీసులు టీడీపీ, వైసీపీ శ్రేణుల పై లాఠీ ఛార్జి చేసి చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి సవితమ్మ అక్కడికి చేరుకొని టీడీపీ క్యాడర్‌ను అక్కడినుండి పంపించే ప్రయత్నం చేశారు. పోలీసులు వైసీపీ శ్రేణులను సైతం అక్కడినుండి దూరంగా ప పంపించారు. సిఐ యుగంధర్ జూనియర్ కళాశాల ముందు వున్న టీడీపీ నాయకుడు కి చెందిన షాప్ వద్ద కొంత మంది ఉండడంతో అక్కడి చేరుకొని షాప్ ను మూయాలని చెప్పగా టీడీపీ శ్రేణులు సిఐ తీరును వ్యతిరేకించారు. దీంతో సిఐకి టీడీపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.దీంతో సవితమ్మ అక్కడికి చేరుకొని పార్టీ శ్రేణులను అక్కడి నుండి వెళ్లి పోవాలని తెలిపింది. పోలీసులు షాప్ ను మూసి వేసించారు. కొద్ది సేపు తరువాత వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే సమయంలో వైసిపీ శ్రేణులు ఉషాశ్రీ తోపాటు గేటు వరకు వచ్చారు. పోలీసులు ఉషాశ్రీ ని అనుమతించారు. గేటు బయట వున్న టిడిపి నాయకుడు చిన్నవెంకటరాముడిని సిఐ అక్కడి నుండి వెళ్లాలని తోయగా టీడీపీ శ్రేణులు సిఐతో వాగ్వాదానికి దిగారు.

మహిళా అభ్యర్థులను ఆదరించండి

ప్రజాశక్తి - చిలమత్తూరు

వైసిపి తరపున పోటీచేస్తున్న హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయశాంతమ్మ, నియోజకవర్గం అభ్యర్థి దీపికను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసిపి సీనియర్ నాయకులు రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు చిలమత్తూరు మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తొలిసారి హిందూపురం లో మహిళా అభ్యర్థులు పోటీ చేస్తున్నారని సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్ద పీట వేసిన జగన్ మోహన్ రెడ్డి సీట్ల కేటాయింపులోని మహిళలకు పెద్ద పీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి, రవీంద్రరెడ్డి, టేకులోడు కవిత, జబీఉల్లా, సీనియర్ నాయకులు శెట్టిపల్లి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలయ్య కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బాలకృష్ణ మంగళవారం పట్టణంలో మండు టెండలను సైతం లెక్కచేయకుండా తనదైన శైలిలో రోడ్ షో, ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మరోపక్క బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి ప్రచారంతో పాటు లింగాయతుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి తన భర్త బాలకృష్ణతో పాటు ఎంపీ అభ్యర్థి పార్థసారథికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా బాలకృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ పట్టణంలో ఇంటింటికి వెళ్లి తన సోదరుడు బాలకృష్ణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, బాలకృష్ణ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నంబూరి సతీష్, తెలుగు యువత అధ్యక్షులు సురేష్ నాయక్, పూలకుంట సర్పంచి మంజునాథ్, న్యాయవాది శివశంకర్, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో కొత్తచెరువుకు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ మేరకు వారు పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో మంగళవారం పల్లె సింధూర రెడ్డి కి మద్దతు ప్రకటించి టిడిపి కండువా వేసుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కిరణ్, కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, ఆది,వంశీ కిషోర్, సుబ్రహ్మణ్యం, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలో హోటల్ ఆదినారాయణ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పార్టీలోకి చేరిన వారికి పెనుగొండ టిడిపి ఎమ్మెలే అభ్యర్థి సవితమ్మ పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోమశేఖర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

ఓబుళదేవరచెరువు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నే రైతులకు రూ.20వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ పేర్కొన్నారు. హామీ ఇచ్చారు. ఈ మేరకు వారు ఓడి చెరువు పంచాయతీలోని ఓడి చెరువు, అకుతోటపల్లి, వేమారెడ్డి పల్లి, బాబాస పల్లి, మారేవాండ్ల పల్లి గ్రామాల్లో రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తి చంద్రశేఖర్, జయచంద్ర,పిట్టా ఓబుల్ రెడ్డి, ఎద్దుల ప్రమోద్ రెడ్డి, మేకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన 52 కుటుంబాలకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు వైసిపిలో చేరారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో షమీల్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నుంచి వైసీపీలో చేరారు. అమ్మాజాన్, షబానా, షాహినా, కే గంగులమ్మ, ఉష, రేష్మ, నౌజీ, సోనీ, భాను, శ్రీనిజ, జయమ్మ, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగవారం ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ వారికి కండువాలు వేసే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పెనుకొండ : మండల పరిధిలోని దుద్దేబండ పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్తలు రామాంజనేయులు, బోయ నాగరాజు, జంగమయ్య వైసిపిలోకి చేరారు.మంగళవారం పెనుకొండ పట్టణంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త శ్రీచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, సింగిల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో నంబులపూలకుంట మండలం ధనియాని చెరువు పంచాయతీ సోమ రాజుకుంట కు చెందిన 15 వైసిపి కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త శివారెడ్డి, పాలకొండయ్య, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

బిజెపి, తొత్తులను సాగనంపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-పుట్లూరు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో ఆ పార్టీకి తొత్తులుగా ఉన్న పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పుట్లూరు, యల్లనూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్లూరు మండలం ఎ.కొండాపురం, అరకటివేముల, సూరేపల్లి, కడవకల్లు, చింతకుంట, పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి, యల్లనూరు మండల కేంద్రాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేనతోపాటు లోపాయికారిగా తొత్తుగా ఉన్న వైసిపికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రాష్ట్రాన్ని నాశనం చేశాయన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మల్లికార్జున, శైలజానాథ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి, మండల నాయకులు వెంకటచౌదరి, భాస్కర్‌రెడ్డి, నాగభూషణ, అమ్మలదిన్న కుళ్లాయప్ప, బుక్కరాయసముద్రం నెట్టికంటయ్య, రమణ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు అడుగుజాడల్లో నడుస్తాం

120 మంది ఎంఆర్‌పిఎస్ కార్మికులు సిఐటియులో చేరిక

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్



సంఘీభావం తెలుపుతున్న కార్మికులు

కార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సిఐటియు అడుగుజాడల్లో నడుస్తామని కార్మికులు తెలిపారు. ఎంఆర్‌పిఎస్‌కు చెందిన దాదాపు 120 మంది కార్మికులు మంగళవారం నగరంలో సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా సిఐటియులో చేరిన వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా పోరాటాలు సాగిస్తున్న సిఐటియు అనుబంధం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, కె.నాగభూషణంతో కలిసి నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు, ఎంఆర్‌పిఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశు, ఎల్.దేవరాజు, ట్రెజరర్ ఎం.ముత్తురాజ్, సహాయ కార్యదర్శి సర్దార్ అమ్మ, పెద్దవన్నూరు, సలహా కార్యదర్శి మంజునాథ, రాజేష్, కమిటీ సభ్యులు నారాయణ, కార్తీక్, శేఖర్, ఓబుళమ్మ, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు

డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఇబి.దేవి

ప్రజాశక్తి-అనంతపురం



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఇబి.దేవి

ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ ఇబి.దేవి తెలిపారు. ఈమేరకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పని చేస్తాయన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో చికిత్స అందించలేని సందర్భంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తప్పనిసరిగా ఉంచాలన్నారు. కోవిడ్ సంబంధిత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాల్లో పని చేసే సిబ్బందికి వైద్యాధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. 13న వైద్యాధికారులు, ఇతర సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు సుజాత, యుగంధర్, అనుపమ జేమ్స్, నారాయణస్వామి, రవిశంకర్, డిఎంఒ.ఓబులు, ఎస్ఒ మహమ్మద్ రఫీ, ఫార్మసీ ఆఫీసర్ రమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో సంక్షేమం, అభివృద్ధి : కాలవ

ప్రజాశక్తి-డి.హీరేహాల్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాలవ శ్రీనివాసులు

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమంతోపాటు అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం డి.హీరేహాల్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధిలో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే మండలంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కావున ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాగలి రాజు, నాగలి పుష్పావతి, శ్రీరాములు, మకాశి వెంకటేశులు, గచ్చి మోహన్, భోజరాజు, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.



రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

గుమ్మఘట్ట : మండల పరిధిలోని భూపసముద్రం గ్రామ పంచాయతీకి చెందిన 14 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపిడిఒ గౌరీదేవికి రాజీనామా ప్రతులను అందజేశారు. ఎర్రంపల్లి గ్రామంలో ఉండే ముగ్గురు వాలంటీర్లు నీలావతి, సునీత, నగేష్ ఇదివరకే రాజీనామా చేయగా భూపసముద్రంలో 11 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో అనిల్‌కుమార్, సంతోష్, గౌతమి, నస్రీన్, శివ, లక్ష్మి, మహేష్, సుమలత, సునీత, నగేష్, నీలావతి, ఉన్నట్లు తెలిపారు.

9న కామ్రేడ్ సుబ్బారెడ్డి సంస్మరణ సభ

తాడిపత్రి రూరల్ : సీనియర్ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ జి.సుబ్బారెడ్డి సంస్కరణ సభను ఈనెల 9న గురువారం యల్లనూరు మండలం వెన్నపూసపల్లిలో నిర్వహించనున్నట్లు ఎపి రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, విరసం సభ్యురాలు వరలక్ష్మి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కావున కమ్యూనిస్టు బావ నాయకులు, మేథావులు, రైతులు సుబ్బారెడ్డి సంస్కరణ సభను జయప్రదం చేయాలని కోరారు.

బండారు శ్రావణిశ్రీకి పరామర్శ

పుట్లూరు : వడదెబ్బకు గురైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని మండల టిడిపి నాయకులు మంగళవారం పరామర్శించారు. విరామం లేకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రావణిశ్రీ నాలుగు రోజుల క్రితం వడదెబ్బకు గురై ఇంటి వద్దే చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, రామచంద్రనాయుడు, వెంకటనాయుడు, తాజ్, కడవకల్లు నాగేశ్వర్‌రెడ్డి, హరి, వేణు, రంగయ్య, శ్రీపతి, జయచంద్రారెడ్డి, కార్యకర్తలు తదితరులు శ్రావణిశ్రీని పరామర్శించారు.



శ్రావణిశ్రీని పరామర్శిస్తున్న మండల టిడిపి నాయకులు

నిబంధనలు పాటించకుంటే చర్యలు

ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కరుణకుమారి

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా ఎన్నికల నిబంధనలను పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కరుణకుమారి హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల ఖర్చు లెక్కలు క్రమం తప్పకుండా సమర్పించడం లేదన్నారు. సోమవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు నియోజకవర్గాన్ని సందర్శించినప్పుడు అభ్యర్థుల లెక్కల తీరును చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కాగా నామినేషన్లు ఉపసంహరించుకున్న వారికి డిపాజిట్ సొమ్ము వెనక్కి ఇస్తామన్నారు. అయితే తిరస్కరించిన నామినేషన్లకు డిపాజిట్ సొమ్ము వెనక్కి రాదన్నారు. అభ్యర్థులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేసుకోవాలనుకుంటే అనుమతి తీసుకోనప్పటికీ ఎక్కడ ప్రచారం చేస్తారో అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ సందర్భంగా తిరిగేందుకు అభ్యర్థికి, ఇద్దరు ఏజెంట్లకు కలిపి మూడు వాహనాలకు అనుమతి ఇస్తామన్నారు. అనుమతి లేకుండా వాహనాలను ఉపయోగిస్తే సీజ్ చేస్తామన్నారు. కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎప్పటికప్పుడు ఎన్నికల లెక్కలు సమర్పించడం లేదన్నారు. పరిమితికి మించి ఖర్చుపెట్టిన ఆర్‌పి చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. పోలింగ్ ఏజెంట్లు స్థానికులై ఉండాలన్నారు. 13 మంది అభ్యర్థులు, 'నోటా' ఉన్నందున బ్యాలెట్ యూనిట్ రెండు కంపార్ట్‌మెంట్లుగా వస్తుందన్నారు. వాటిని ఓటర్ల అవగాహన కోసం ప్రదర్శిస్తామన్నారు. అభ్యర్థులు ఈనెల 10న సాయంత్రం ఐదు గంటల్లోగా ఎన్నికల ప్రచారం ముగియాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి చిన్నప్పయ్య, ఇండిపెండెంట్లు, వివిధ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కరుణకుమారి

ఆదరించండి.. కాపలాదారుగా ఉంటా..

జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు



ప్రచారంలో మాట్లాడుతున్న జెసి అస్మిత్‌రెడ్డి

'నన్ను ఒక్కసారి గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించడంతోపాటు మీకు కాపలాదారుగా పని చేస్తా..' అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు వరదాయపల్లి, అమ్మలదిన్నె, ధర్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపించడంతోపాటు సేవకుడిగా పని చేస్తానన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అవ్వాతాతలకు రూ.4వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్, 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ రూ.1500, ఉచితంగా నెలకు మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి అమలు చేయనున్నట్లు తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి, యువ నాయకులు లోక్‌నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, షేక్‌పల్లి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

సెంటిమెంట్‌ను పునరావృతం చేయాలి

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

శింగనమలలో ఏపార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుస్తారో.. అదే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్‌ను పునరావృతం చేయాలని వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులుతో కలిసి మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన రోడ్‌షోకు వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో మండల కేంద్రం జనసంద్రంగా మారింది. అనంతరం బస్టాండ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే అదేపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు చాలా తెలివివంతులని, ఎవరిని గెలిపించాలో బాగా తెలుసు అన్నారు. కాగా జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామాలకే పరిపాలన తీసుకురావడంతోపాటు పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే చేర్చారన్నారు. ఆయా పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా వీరాంజనేయులును ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ రాగే పరుశురాం, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, రాష్ట్ర నాయకులు వడిత్యా శంకర్‌నాయక్, ఎంపిపి యోగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేస్తా..: గుమ్మనూరు

ప్రజాశక్తి-గుత్తి

ఒక్కసారి ఆదరించండి.. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలతోపాటు గుత్తి, పామిడి పట్టణాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ హామీ ఇచ్చారు. మంగళవారం గుత్తి ఆర్‌ఎస్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో సమస్యలతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఏ గ్రామంలో చూసినా తాగునీరు, డ్రెయినేజీ సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఈనేపథ్యంలో టిడిపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యంగా చంద్రబాబుతోనే రాష్ట్రంలో సూపరిపాలన కొనసాగుతుందన్నారు. కావున ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. తర్వాత బసినేపల్లి, అనగానిదొడ్డి, మాముడూరు, తురకపల్లి, అబ్బేదొడ్డి, పి.ఎర్రగుడి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్, టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణ, కెసి.హరి, చిన్నరెడ్డియాదవ్, ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, దిల్కా శీనా, పి.రవితేజ, పి.నారాయణస్వామి, బర్దివలి, జక్కలచెరువు గోవిందు, ప్రతాప్, కోనంకి కృష్ణ, శ్రీనివాస్‌చౌదరి, శ్రీకాంత్‌చౌదరి, బోర్‌వెల్ నాగరాజు, డాక్టర్ వి.నాగేంద్ర, న్యాయవాది సోము, కరిడికొండ సూరి, సి.బాలరాజు, ఎన్.రమేష్‌యాదవ్, కొనకొండ్ల సూరి, టౌన్ బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్ జిలాన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు నమస్కరిస్తున్న గుమ్మనూరు జయరామ్

'మెట్టు' సతీమణి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గం : వైసిపి ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి మెట్టు యశోదమ్మ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గుమ్మగట్ట మండలం 75 వీరాపురంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వైసిపికి ఓట్లు వేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు నాకే ఉంది..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శైలజానాథ్

ప్రజాశక్తి-నార్పల

కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన తనకే ఓటు అడిగే హక్కు ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శైలజానాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక గాంధీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాల శాసనసభ్యునిగా ఎన్నికై నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ముఖ్యంగా నార్పల మండలంలో కస్తూరిబా గాంధీ పాఠశాల, బాలికల పాఠశాల భవనం, ఇండోర్ స్టేడియం, నార్పల–అనంతపురం రోడ్డు నిర్మాణంతోపాటు ఇప్పుడు పూర్తయిన కూతలేరుపై బ్రిడ్జి సైతం తాను మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిందే అని గుర్తు చేశారు. అలాగే మండల రైతులకు సాగునీటిని పూర్తిస్థాయిలో అందించామన్నారు.




ప్రచారంలో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

తుంపెర డీప్ కట్టు వద్ద అక్రమంగా నీటిని తీసుకెళ్లేందుకు యత్నించిన అప్పటి ముఖ్యమంత్రి తమ్ముడు, సొంత పార్టీ ఎంపీ వివేకానందరెడ్డినే అడ్డుకున్న వ్యక్తిని తాను అని గుర్తు చేశారు. అదేవిధంగా ముస్లిములకు వైఎస్ఆర్ నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే రిజర్వేషన్ తీసేస్తామన్న నరేంద్ర మోడీతో పరోక్షంగా సిఎం జగన్, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా జతకట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం బస్టాండు నుంచి దుగుమర్రి రోడ్డు, గూగూడు రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాషా, మల్లికార్జున, రామాంజనేయులు, సిపిఎం, సిపిఐ నాయకులు కుళ్లాయప్ప, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

'భూహక్కు చట్టం'పై దుష్ప్రచారం : విశ్వ

ప్రజాశక్తి-వజ్రకరూరు

సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధి పొందాలనే కుయుక్తులు, కుట్రలతో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టిడిపి అధినేత నారా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వజ్రకరూరు మండలంలోని తట్రకల్లు, గంజికుంట, వజ్రకరూరు, బోడిసానిపల్లి, బోడిసానిపల్లి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై టిడిపి నేతలు దుష్ప్రచారం చేసి ఓట్లు కొల్లగొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ యాక్ట్‌పై గతంలో జరిగిన శాసనసభ సమావేశాల్లో స్వయానా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మెచ్చుకున్న విషయాన్ని చంద్రబాబు మర్చిపోయారా.. అంటూ ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో ఏనాడైనా ఒక్కసారైనా అసెంబ్లీలో ఇది తప్పు అని ప్రశ్నించారా అన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడడం సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ భూముల పట్ల తీసుకున్న నిర్ణయాలతో చాలా మేలు జరుగుతుందన్నారు. భూ సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ యాక్ట్ ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. కాగా రైతులకు సంబంధించి పంట నష్ట పరిహారం అందిచేందుకు ఎన్నికల కమిషన్ అనుమతులు ఇచ్చేలా సహకరించాలని కోరారు. తెలంగాణలో రైతులకు సంబంధించి నష్టపరిహారం అందించేందుకు ఎన్నికల కమిషన్ అనుమతులు ఇచ్చిందన్నారు. ఇక్కడ కూడా సహకరిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కాగా మీకు మంచి జరిగి ఉంటేనే ఓట్లు వేయమని జగన్ అడుగుతుంటే.. ప్రతిపక్షాలు మాత్రం జగన్‌ను తిట్టి ఓట్లు అడుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఐదేళ్లపాటు నియోజకవర్గంలో అందుబాటులో లేకుండా పోయి, ఇప్పుడు తిరుగుతూ ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదేళ్లకు ఒకమారు ప్రజలకు కనిపించే కేశవ్‌కు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

కాగా వై.విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, సర్పంచి సుశీలా ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేష్, తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపిఎస్ ఆర్టీసీ కడప జోనల్ ఛైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ వెంకటేశులు, రాము, తిప్పేస్వామి, కరుణాకర్, తగ్గుపర్తి నరేంద్ర, గురుమూర్తిరెడ్డి, భీమన్న, తిమ్మన్న, మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపితో దేశానికి ప్రమాదం

సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్

ప్రజాశక్తి-వజ్రకరూరు

మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపితో దేశానికే ప్రమాదమని ఉరవకొండ సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్ హెచ్చరించారు. మంగళవారం ఉరవకొండ సిపిఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలను అమలు చేస్తామని, నల్లధనాన్ని వెలికితీస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా దేశంతోపాటు రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిందన్నారు. రాష్ట్రాలు, ప్రాంతాలు, ప్రజల మధ్య మతాల పేరిట మారణహోమం చేయడమే ప్రధాన అజెండాగా బిజెపి పాలన సాగిస్తోందని విమర్శించారు. పదేళ్లలో బిజెపి కేవలం స్వార్థ రాజకీయాలు చేయడానికే సమయాన్ని కాలాన్ని వృథా చేసిందన్నారు. అదేపంథాలోనే వైసిపి, టిడిపిలు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడకుండా బిజెపికి లొంగిపోయాయన్నారు. కావున రానున్న ఎన్నికల్లో బిజెపితోపాటు వైసిపి, టిడిపి అభ్యర్థులకు బుద్ధి చెప్పి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.



విలేకరులతో మాట్లాడుతున్న
సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్